# నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన..

# టీ ఆర్ పి ఎస్ అధ్యక్షులు వల్లకాటి రాజ్.....

**- 129వ డివిజన్ సూరారం కార్పోరేటర్ మంత్రి సత్యనారాయణ......**



తెలంగాణ పద్మశాలి మ్యారేజ్ బ్యూరోస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం చింతల్ సాయిబాబా దేవాలయం ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ ,129వ డివిజన్ సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ , గజం శ్రీనివాస్ పాల్గొన్నారు.పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ మాట్లాడుతూ మ్యారేజ్ బ్యూరో సభ్యులందరూ ఒక కుటుంబం లాగా ఐక్యమత్యతతో ఉండి పెళ్లి సంబంధాల విషయంలో కలిసికట్టుగా ముందుండి వధువు మరియు వరుడు ఇద్దరి మధ్య సఖ్యత కుదిర్చి అన్ని విషయాలు క్షుణ్ణంగా పరిశీలించి సంబంధాలు కుదిరించాలని తెలియజేశారు. అనంతరం 129వ డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ మాట్లాడుతూ మన పద్మశాలి లందరూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడైనా ఎన్నికలలో అవకాశాలు వస్తే వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర మ్యారేజ్ బ్యూరో అధ్యక్షులు బొమ్మ అశోక్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పద్మశాలి వధూవరుల పరిచే వేదికలను ఏర్పాటు చేస్తున్నామని ఇకముందు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో పరిచయ వేదికను నిర్వహిస్తామని మరియు ఎవరైనా నిరుపేద ఆర్థిక స్తోమత లేని వధువులకు వారికి పుస్తె మెట్టెలు సహాయం చేస్తానని స్వయంగా అధ్యక్షులు ప్రకటించారు. అనంతరం చైర్మన్ రాసి దయానంద్ మాట్లాడుతూ మ్యారేజ్ బ్యూరో నిర్వాహకులను కార్మికులుగా గుర్తించి వారికి ఈఎస్ఐ లాంటి సదుపాయాలు కల్పించాలని మరియు మ్యారేజ్ బ్యూరో సంఘం లో ఉన్న పేద సభ్యులకు ప్రభుత్వం తరపున ఇంటి స్థలాలు గాని ఇందిరమ్మ, డబుల్ బెడ్రూంలో ఇప్పించగలరని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ ను విన్నవించారు. మరియు దాతల సహకారంతో పేద వధూవరులకు సామూహిక ఉచిత వివాహాలు మా సంఘం ఆధ్వర్యంలో జరిపిస్తామని తెలియజేశారు. అలాగే ప్రధాన కార్యదర్శి గంజి స్వామినాథన్ మాట్లాడుతూ మ్యారేజ్ బ్యూరో సంఘం కార్యక్రమాలు వివరిస్తూ సభ్యులందరూ కలిసికట్టుగా ఐక్యమత్యంతో మెలగాలని ఆర్థికంగా నీతి నిజాయితీతో సంబంధాలు కుదుర్చాలని ఆయన అన్నారు. అనంతరం మహిళా అధ్యక్షురాలు కాముని హైమావతి మాట్లాడుతూ మ్యారేజ్ బ్యూరో సంఘంలో మహిళలు కూడా భారీ సంఖ్యలో సభ్యత్వాలు పొంది ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు.

# విషాద వేళ అండగా బాలకిషోర్ రెడ్డి

**- కొమ్మాలలో 7 బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం**
**- రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధుల పరామర్శ**



గీసుగొండ మండలం కొమ్మాల గ్రామాన్ని వరుస మరణాలు విషాదంలో ముంచెత్తిన నేపథ్యంలో బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తూ అల్లం బాలకిషోర్ రెడ్డి మానవీయతను చాటుకున్నారు. గ్రామాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఇటీవల మృతి చెందిన గాదం కొమ్మాలు, తాళ్లపల్లి సమ్మక్క, బస్కే సరోజన, సాయిలి మల్లక్క, ఉంగ్రాటి లక్ష్మి, వలుగుల కాంతమ్మ, బొడిగె వెంకట నర్సు కుటుంబాలను కలిసి వారి బాధను పంచుకున్నారు. ఈ సందర్భంగా "ప్రజల కష్టసుఖాల్లోనే నిజమైన నాయకత్వం కనిపించాలి" అని పేర్కొన్నారు. బాధితులకు తక్షణ ఉపశమనంగా జిల్లా నాయకుడు అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా బాలకిషోర్ రెడ్డి తరపున ఏడు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5,000 చొప్పున మొత్తం రూ.35,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మాల గ్రామ సర్పంచ్ కన్నెబోయిన యమునా ప్రవీణ్ యాదవ్, ఉప సర్పంచ్ బట్టమేకల శివకుమార్, దసురు తండా సర్పంచ్ కేలోతు అమృత బిక్షపతి పాల్గొన్నారు. వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, యువజన ప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. రాజకీయాలకు అతీతంగా గ్రామ ప్రజలకు అండగా నిలిచిన బాలకిషోర్ రెడ్డి చర్యలను స్థానికులు అభినందించారు. విషాద సమయంలో అందించిన ఈ సహాయం బాధిత కుటుంబాలకు కొంత ఊరటనిచ్చింది.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

**- అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలని డిమాండ్**
**-- సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు**



కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు--కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 12వ తేదీన నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) నాయకులు పిలుపునిచ్చారు. రైతులు, కార్మికులు, ప్రజా సంఘాలు, కార్యకర్తలు సమ్మెలో పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా అబ్బనికుంటలోని తెలంగాణ రైతు సంఘం కార్యాలయంలో రైతు సంఘాల సమావేశం నిర్వహించి కరపత్రాన్ని ఆవిష్కరించారునాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమెరికా ప్రభుత్వానికి లొంగిపోయి, ఆ దేశ వ్యవసాయ ఉత్పత్తులపై ఎలాంటి సుంకాలు లేకుండా దిగుమతి చేసుకునే విధంగా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్నదని విమర్శించారు. ఈ ఒప్పందం వల్ల అమెరికా నుంచి మొక్కజొన్న, పత్తి, సోయాబీన్ తదితర పంటలతో పాటు పాల ఉత్పత్తులు కూడా భారత్‌లోకి పెద్దఎత్తున దిగుమతి అవుతాయని తెలిపారు. అమెరికా ప్రభుత్వం తమ రైతులకు 50 శాతం వరకు సబ్సిడీ ఇస్తుండగా, భారత ప్రభుత్వం కేవలం 3 శాతం మాత్రమే సబ్సిడీ ఇస్తోందని పేర్కొన్నారు. దీనివల్ల అమెరికా ఉత్పత్తులు చౌకగా మార్కెట్లోకి వచ్చి, మన దేశ రైతులు పోటీ పడలేక దివాలా తీసే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. 13 నెలల పాటు సాగిన రైతాంగ ఉద్యమం తరువాత ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆరోపించారు. పంటలకు కనీస మద్దతు ధరపై స్పష్టత ఇవ్వకపోవడం, ఎరువుల సబ్సిడీ తగ్గించడం, పురుగుమందుల ధరలు పెంచడం, యూరియా కొరత సృష్టించడం వంటి చర్యలు రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని విమర్శించారు. అలాగే కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా విత్తన చట్టంలో మార్పులు చేస్తున్నారని, విద్యుత్ చట్టం--2025 ద్వారా వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్‌ను తొలగించే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ కేటాయింపులు తగ్గించడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్‌కేఎం జిల్లా కన్వీనర్లు సోమిడి శ్రీనివాస్, రాచర్ల బాలరాజు, చిర్ర సూరి, వల్లందాస్ కుమార్, సుధమల్ల భాస్కర్, టీయూసీఐ నాయకులు కొత్తపల్లి రవి, ఊరటి హంసల్ రెడ్డి, ముఖిడి పీరయ్య, బొజ్జం కర్ణాకర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్ర చేసే శివ స్వాముల కోసం బోరింగ్ మరమ్మత్తులు

**- విలేకరి సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించిన సర్పంచ్**





నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న బోరింగ్ మరమ్మతులు చేయించారు. అటవీ ప్రాంతంలో పాదయాత్ర చేసే శివ స్వాముల కోసం నీటి వసతి తక్కువగా ఉండడంతో నమస్తే ఇందూర్ విలేఖరి హన్మంత్ మన్ననూర్ సర్పంచ్ మంజుల రాజారామ్ కి సమాచారం ఇవ్వగానే వెంటనే స్పందించి బోరింగ్ మురమత్తులు చేయించారు. అదేవిధంగా పాదయాత్ర చేసే స్వాముల కోసం అన్నదాన కార్యక్రమం మరియు పనుల పంపిణీ కూడా నిర్వహించారు. రాత్రి సమయంలో పాదయాత్ర చేసే స్వాముల కోసం వీధి దీపాలను కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విస్లావత్ మంజుల రాజారాం మరియు గ్రామ అధ్యక్షులు పిట్టల సురేష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బెడదకు చెక్...

**- గీసుగొండలో సర్పంచ్ చర్యలు ప్రారంభం**
**- గ్రామ భద్రతే లక్ష్యం**
**- సమన్వయంతో కోతుల తరలింపు కార్యక్రమం విజయవంతం**



గీసుగొండ గ్రామంలో కోతుల బెడదకు ముగింపు పలికేందుకు గ్రామ పంచాయతీ కీలక చర్యలు చేపట్టింది. సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ సారథ్యంలో కోతుల తరలింపు కార్యక్రమం సోమవారం అధికారికంగా ప్రారంభమై విజయవంతంగా కొనసాగింది. గ్రామ ప్రజల భద్రత, ఆస్తుల రక్షణను ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని చేపట్టిన ఈ చర్యలకు గ్రామస్తుల నుంచి మంచి స్పందన లభించింది. కోతుల కారణంగా పంటలు, ఇళ్లపై దాడులు, చిన్నారులు--వృద్ధులకు ఇబ్బందులు పెరుగుతున్న నేపథ్యంలో పంచాయతీ ముందస్తు ప్రణాళికతో ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసింది. కోతులను సురక్షితంగా పట్టుకుని తరలించేందుకు అవసరమైన సౌకర్యాలతో పాటు ప్రోత్సాహక నిధులను కూడా అందజేసి కార్యక్రమాన్ని వేగవంతం చేసింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోట ప్రమోద్, స్థానిక పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, గ్రామ పెద్దలు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్రమబద్ధంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా చర్యలు కొనసాగేందుకు పర్యవేక్షణ చేపట్టారు. సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ మాట్లాడుతూ, "గ్రామంలో ప్రజలు నిస్సంకోచంగా తిరగగలగాలి. పిల్లలు, మహిళలు భయపడకుండా జీవించే వాతావరణం కల్పించడం పంచాయతీ బాధ్యత" అని తెలిపారు. సమన్వయ నైపుణ్యం, ప్రజల పట్ల నిబద్ధతతో తీసుకున్న ఈ చర్య గ్రామస్థుల్లో విశ్వాసాన్ని పెంచింది. కోతుల బెడద తగ్గడంతో గ్రామంలో ఉపశమనం నెలకొంది. కార్యక్రమం విజయవంతంగా సాగినందుకు ప్రజలు పంచాయతీ పాలకవర్గాన్ని అభినందించారు.

# రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, సాధారణ పరిశీలన..



2 కౌంటింగ్ సిబ్బంది యొక్క రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ సమక్షంలో పూర్తి మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా కౌంటింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ సమక్షంలో మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ సమావేశ మందిరంలో ఎన్నికల సంఘం నిబంధనలననుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు.

ఎన్నికలు నిర్వహించవలసి ఉన్న నాలుగు మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల కౌంటింగ్ విధులు నిర్వర్తించే కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లను రెండవ ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. కౌంటింగ్ సిబ్బంది మొత్తం సూపర్వైజర్లు 89 అసిస్టెంట్లు 178 మంది సిబ్బందిని కేటాయించడం జరిగిందని ఆయా మున్సిపాలిటీల్లో కేటాయించిన వారికి వారి వారి మున్సిపాలిటీల్లో 12వ తేదీన మధ్యాహ్నం 2.00 గంటలకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు విక్టర్ , మదిమోహన్, సి.పి.ఓ. రఘునందన్ ఎస్.ఓ. శివకుమార్, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు ఉన్నారు.

# మడికొండ సోషల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్‌లో ఉద్రిక్తత

**- ప్రిన్సిపాల్‌పై వేధింపుల ఆరోపణలు**
**- విద్యార్థుల రోడ్డుబైఠాయింపు**



మడికొండ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల వసతి గృహంలో ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి వ్యవహారశైలిపై విద్యార్థినులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కులగజ్జి చేస్తూ 12 మంది విద్యార్థినులను కిందపడేసి చితకబాదినట్లు ఆరోపిస్తూ, మిగతా విద్యార్థులందరూ కలిసి గురువారం నిరసనకు దిగారు. హాస్టల్ గేటు మూసివేసి, వరంగల్--హైదరాబాద్ ప్రధాన రహదారిపై బైఠాయించి ప్రిన్సిపాల్‌ను వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. సివిల్ డ్రెస్‌లో ఉన్న విద్యార్థులను కూడా అపార్థంగా మాట్లాడి అవమానపరుస్తున్నారని, వారి మనోభావాలు దెబ్బతింటున్నాయని విద్యార్థులు వాపోయారు. గత కొద్ది రోజులుగా మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురిచేస్తున్నారని, తరచూ దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో చదువు కొనసాగించడం కష్టమైందని తెలిపారు. విద్యార్థులకు మద్దతుగా స్వేరోస్ బృందం నిలిచింది. స్వేరో స్టూడెంట్స్ యూనియన్ (ఎస్.ఎస్.యు) హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్, రాష్ట్ర ఈసీ సభ్యుడు మారేపల్లి మనోజ్ తదితరులు సంఘీభావం తెలిపారు. అధికారులు వెంటనే విచారణ చేసి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

